## రాష్ట్ర స్థాయి 28వ రీజనల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్-2025



అనంతపురము, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, సాంకేతిక విద్యా శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి 28వ రీజనల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్-2025ని ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు జ్యోతిని వెలిగించి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక వికాసం ఎంత అవసరమో, శారీరక ధృడత్వం కూడా అంతే అవసరమని, క్రీడలు వ్యక్తి వికాసానికి దోహదపడతాయని తెలియజేశారు. గెలుపు ఓటములు సర్వ సాధారణం అని, వాటిని పక్కన పెట్టి కీడల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురము జడ్పిటిసి శ్రీ జూటూరు చంద్ర కుమార్ గారు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ జయచంద్రా రెడ్డి గారు, సిబ్బంది మరియు పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు

## ఉరవకొండ ఏ.వి.ఆర్ పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం ఘనోత్సవం



ఉరవకొండ, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

ప్రముఖ మండల కేంద్రం ఉరవకొండ పట్టణంలోని ఏ.వి.ఆర్ పాఠశాలలో గణిత శాస్త్రజ్ఞుడు సర్ శ్రీనివాస రామానుజన్ గారి జయంతి సందర్భంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ విక్రమ్ బాబు సార్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్రానికి నిజ జీవితానికి ఉన్న అనుబంధాన్ని తెలియజేసే విధంగా వివిధ గణిత నమూనాలను తయారు చేసి ప్రదర్శనకు ఉంచారు. విద్యార్థులు రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రిన్సిపాల్ విక్రమ్ బాబు సార్ గారు స్వయంగా తిలకించి, విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ అభినందించారు. గణిత శాస్త్రంపై ఆసక్తి పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తుకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు




## పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు - 23.81 లక్షల ఆదాయం

ఉరవకొండ, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా, ఉరవకొండ మండలం:

పెన్నహోబిలం గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమాన్ని ఈ రోజు డిసెంబర్ 22 %-% 2025 న ఘనంగా నిర్వహించారు.

పూర్తి పారదర్శకతతో హుండీ లెక్కింపు

ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని శ్రీ సి ఎన్ తిరమల రెడ్డి గారు %-% పర్యవేక్షకులు, ఉప కమిషనరు కార్యాలయం, కర్నూలు,

మరియు ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, పెన్నహోబిలం, అలాగే శ్రీ యం. వన్నూరు స్వామి %-% ఇన్స్పెక్టర్, అనంతపురం డివిజన్,

కెనరా బ్యాంకు ఉరవకొండ అప్రైజర్ ఆధ్వర్యంలో పూర్తి పారదర్శకతతో నిర్వహించారు.

107 రోజుల్లో ప్రధాన హుండీల ద్వారా



₹23,81,920 ఆదాయం

06-09-2025 నుండి 22-12-2025 వరకు మొత్తం 107 రోజుల కాలానికి గాను,

ప్రధాన హుండీల ద్వారా

రూ. 23,81,920/-

(ఇరవై మూడు లక్షల ఎనభై ఒక వేల తొమ్మిది వందల ఇరవై రూపాయలు) ఆదాయం లభించినట్లు అధికారులు తెలిపారు.

అన్నదానం హుండీ, శాశ్వత హుండీల వివరాలు

అన్నదానం హుండీ ద్వారా 216 రోజుల కాలానికి గాను రూ. 9,003/- వచ్చాయని వెల్లడించారు.

ఇక శాశ్వత హుండీల ద్వారా భక్తులు సమర్పించిన కానుకలు ఈ విధంగా ఉన్నాయి:

బంగారం: 9 గ్రాములు 500 మిల్లీగ్రాములు, వెండి: 256 గ్రాములు 500 మిల్లీగ్రాములు, అనేక సేవా సమితులు, అధికారులు పాల్గొనడం, ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో

బాలాజీ సేవా సమితి సభ్యులు (అనంతపురం),

హనుమాన్ సేవా సమితి సభ్యులు,

గ్రామ పెద్దలు,

విజయ్ భాస్కర్ గారు (షేక్షానుపల్లి), రేగాటి నాగరాజు గారు (రాయంపల్లి),

ఉరవకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది,

కెనరా బ్యాంకు ఉరవకొండ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల విశ్వాసానికి ప్రతీకగా హుండీ లెక్కింపు

భక్తుల విశ్వాసానికి ప్రతీకగా, ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో హుండీ లెక్కింపు నిర్వహించామని దేవస్థాన అధికారులు వెల్లడించారు

## పెద్ద కౌకుంట్లలో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ - 70 మందికి 35.71 లక్షల ఆర్థిక సహాయం

పెద్ద కౌకుంట్ల, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారి సహకారంతో, టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు గారు పెద్ద కౌకుంట్ల గ్రామంలో ఈ రోజు (డిసెంబర్ 22) 70 మంది లబ్ధిదారులకు ₹35,71,465/- విలువైన ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

అనారోగ్య బాధిత కుటుంబాలకు భరోసా

ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు గారు మాట్లాడుతూ,

“కుటుంబంలో ఒకరు అనారోగ్యంతో ఉంటే మొత్తం కుటుంబం కష్టాల్లో పడుతుంది. అలాంటి కష్టకాలంలో ప్రభుత్వం పెద్ద కొడుకులా మీకు అండగా ఉంటుంది” అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్న ఈ సహాయం పేద కుటుంబాలకు గొప్ప ఊరటగా నిలుస్తుందన్నారు.

బెళుగుప్ప మండలం, ఉరవకొండ రూరల్, టౌన్ ప్రాంతాలకు లబ్ధి

ఈ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో

బెళుగుప్ప మండలం, ఉరవకొండ రూరల్, ఉరవకొండ టౌన్ పరిధిలోని గ్రామాలకు



చెందిన లబ్ధిదారులు ఆర్థిక సహాయం పొందారు. అనారోగ్యంతో బాధపడుతున్నవారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

ప్రభుత్వ సేవలకు లబ్ధిదారుల కృతజ్ఞతలు

ఎం ఆర్ ఎఫ్ ద్వారా సహాయం అందుకున్న లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారు మరియు పయ్యావుల శ్రీనివాసులు గారు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అభినందించారు.

మొత్తం వివరాలు

మొత్తం లబ్ధిదారులు: 70 మంది

మొత్తం పంపిణీ చేసిన ఆర్థిక సహాయం: ₹35,71,465/-

## బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా బోయ గోపాల్




కూడేరు, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

భారతీయ జనతా పార్టీ(బీజేపీ)కి సంబంధించిన కిసాన్ మోర్చా జిల్లా స్థాయి సమావేశం అనంతపురంలోని జిల్లా కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన సందర్భంగా కూడేరు మండలం కొర్రకోడు గ్రామానికి చెందిన బోయ గోపాల్ ను కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ తిమ్మారెడ్డి ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దామోదర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బోయ గోపాల్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి పదవి బాధ్యత ఇచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ గారికి మరియు కిసాన్ మోర్చా రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు, ఎక్కడైనా రైతాంగ సమస్యలు తలెత్తితే బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు కోనకొండ్ల రాజేష్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు,నా నియమకానికి సహకరించిన మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ కిసాన్ మోర్చా బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు

## శింగనమాల మండల తాసిల్దార్ కార్యాలయంవద్ద దర్నా

శింగనమల, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

సిపిఐఎం ఎల్ న్యూ డెబక్రసి మండల కార్యవర్గ సభ్యులు సూరి మాట్లాడుతూ!

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి, ది వికచిత్, భారత్, గ్యారెంటీ పర్ రోజూరుగర్ అండ్ అజివిక మిషన్ గ్రామీణ పేరు కొత్త పథకాన్ని ప్రతిపాదిస్తూ, సంబంధిత బిల్లును లోకసభకు పంపినది. ఇది ఆమోదం పొందినట్లు అయితే ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉన్నది. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ పథకం పై తీవ్రమైన దాడి మొదలైంది. యు పి ఏ ప్రభుత్వంలో తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని మహాత్మా గాంధీ పేరు తీసి ది వికచిత్, భారత్




గ్యారెంటీ పర్ రోజుగర్ అండ్ అజివిక మిషన్ గ్రామీణగా మార్చినంత మాత్రాన ఉపాధి కూలీలకు వరికిందేమీ లేదు అని నిలదీశారు. ధరలు పెరుగుదలకు అనుగుణంగా కనీస వేతనాలు పెరుగుదల పని దినాలు పెంపు సవ్యంగా లేకపోవడం సగటు వేతనం 240/-రూ “ తగ్గించడం ఏమిటి

ఉపాదాయ పథకంపై కేంద్ర ప్రభుత్వం మొదటి నుంచి శితకన్ను వేసిందని

అందువల్ల పని అనే గ్యారెంటీ పదం అని తీసివేశారు. కొత్తగా పార్లమెంట్లో ఈ పథకానికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వాటా కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం, ప్రతిపాదించడం వల్ల రాష్ట్రంలో 40 శాతం అధిక భారం పడి ఉపాధి కూలీలకు పని కల్పించలేక పరిస్థితులు ఎదురు,ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాము.

పాల్గొన్నవారు:- లక్ష్మీ రంగయ్య, శ్రీరాములు, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, మాజీ ప్రెసిడెంట్ శంకర, మాజీ ప్రెసిడెంట్ ఆదినారాయణ, రమేష్ తదితరులు



## మిగిలిన ఉప్మాతో టేస్టీగా బోండాలు, పిల్లలకు నచ్చేస్తాయి

ఇంట్లో ఉప్మా చేస్తే చాలా వరకు మిగిలిపోతుంది. కారణం ఎక్కువమందికి నచ్చకపోవడమే. అలా ఉప్మా మిగిలిపోయినప్పుడు పడేయకుండా బోండాలు చేసుకుని తింటే బావుంటాయి. పిల్లలకు ఇవి బాగా నచ్చుతాయి. ఉప్మా తినని పిల్లలకు ఇలా బోండాలు చేసి పెడితే తినేస్తారు. ఆలూ బోండాలాగే ఉప్మా బోండాలు కూడా చాలా రుచిగా వస్తాయి.

**కావాల్సిన పదార్థాలు**

**వండిన ఉప్మా - రెండు కప్పులు**
**బియ్యప్పిండి - రెండు స్పూన్లు**
**కారం - అర టీస్పూను**
**వాము - అర టీస్పూను**
**బేకింగ్ సొడా - పావు టీస్పూను**
**శెనగపిండి - ఒక కప్పు**
**నీళ్లు - తగినన్ని**
**ఉప్పు - రుచికి సరిపడా**
**నూనె - వేయించడానికి సరిపడా**
**కొత్తిమీర తరుగు - రెండు స్పూన్లు**

తయారీ ఇలా

1. ఉప్మా మీకు నచ్చిన విధంగా వండుకోవాలి. చల్లారాక వాటిని ఉండలుగా చుట్టుకోవాలి.
2. ఇప్పుడు ఒక గిన్నెలో శెనగపిండి, బేకింగ్ సోడా, బియ్యప్పిండి, వాము, కారం, ఉప్పు వేసుకుని బాగా కలపాలి.
3. కొంచెం కొంచెం నీళ్లు కలుపుకుని ఉండలు కట్టకుండా కలపాలి. బోండాలు వేసుకోవడానికి వీలుగా చిక్కగా కలుపుకోవాలి.
4. కొత్తిమీర తరుగు కూడా వేసి బాగా కలపాలి.
5. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి.
6. నూనె వేడెక్కాక రుబ్బులో ముంచుకున్న ఉప్మా ఉండల్ని తీసి నూనెలో వేసి వేయించాలి.
7. ఇవి వేడిగా ఉన్నప్పుడు తింటే మంచి రుచిగా ఉంటాయి.

ఉప్మా అనే పదం ఉప్పు, మావు అనే రెండు తమిళ పదాల నుంచి పుట్టింది. అదే తెలుగు ఉప్మాగా మారింది. ఉప్మాను కొంతమంది బొంబాయి రవ్వతో చేస్తే, మరికొందరు గోధుమ నూకతో చేస్తారు. ఉప్మా తినడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. ఇది తినడం వల్ల చాలా త్వరగా జీర్ణం కాదు. పొట్ట నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఉప్మా మంచి ఎంపిక.